


ఇప్పుడు నా వయస్సు ముప్ఫైఐదు సంవత్సరాలు. అయినా నేను ఇంతవరకు పెళ్ళి చేసుకోలేదు, గవర్నమెంటు కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాను.

నేను ఇరవయ్యవశతాబ్దపు ఆధునిక యువతిని

అయితే–ఉద్యోగం చెయ్యాలని, మగవాడి అండదండలు లేకుండా స్వతంత్రంగా బ్రతకాలని, ఆర్థిక సమానత్వం సాధించాలని నేను ఎన్నడూ అనుకోలేదు.

అసలు అలాంటి ఆలోచన్లే నాకు రావు

నిజం చెప్పాలంటే నేటి చాలా మంది స్త్రీ లలా నాకు ఆదర్శాలు, ఆశయాలు అంటూ ఏమీ లేవు

స్త్రీ కోసం పురుషుడు. పురుషుడి కోసం స్త్రీ సృష్టించబడ్డారు.

పురుషుడు లేనిదే స్త్రీ స్త్రీ లేనిదే పురుషుడు లేరు.

ఆ ఇద్దరూ కల్సి బ్రతికినప్పుడే సృష్టి సౌందర్యం అవగతం అవుతుంది.

ప్రకృతి అందాలు కనిపిస్తాయి.

జీవిత సాఫల్యం సిద్ధిస్తుంది.

ఈ "లోకం" అంటే ఏమిటో తెలుస్తున్న తరుణ వయస్సులోనే నాకు మగవాడి పట్ల అనురాగం, ఆకర్షణ ఏర్పడ్డాయి.

నా చదువు పూర్తి అవగానే చక్కగా పెళ్ళి చేసుకుని. చిన్న సంసారంతో వున్నంతలో హాయిగా ఆనందంగా గడపాలని కలలుకన్నాను

సంసారం, భర్త, పిల్లలు, నాకో చిన్న ఇల్లు చుట్టూ చిన్న పూలతోటా ఇలా నా భవిష్యత్తు గురించి ఎన్నెన్నో బంగారు కలలు కన్నాను.

ఆకాశ హర్మ్యాలు నిర్మించుకున్నాను.

వూహాల ఉయ్యాల లూగాను.

కాని విధి విచిత్రం.

అనుకున్నది జరగక పోవటం, జరిగేది అనుకోక పోవటమే దైవలీల.

నా కలలని కల్లలు చేస్తూ, నా సుమధుర సుందర స్వప్నాలని పరిహసిస్తు. నాఆశాసౌధాలని కూలద్రోస్తూ నా జీవితనావని తల్లక్రిందులు చేస్తూ నిలిచిన ఆ రోజు...నాకు ఇప్పటికీ బాగా గురు

నన్ను బ్రతుకంతా వంటరిదాన్ని చేసి, నన్ను నిరాశా అగాధంలోకి త్రోసి, నా మనసునిండా

**అత్తయ్యా ఆ అనురాగంతోనే నన్ను ఇంట్లో పెట్టుకుని చదివిస్తోంది కూడా. కేవలం పెద్దలు నిర్ణయించారనే కాదు. నాకూ....ఎందుకో....మోహన్ అంటే ఇష్టం. చామనచాయలో ఎత్తుగా వుంటాడు. వుంగరాలజుత్తు.**

వైరాగ్యాన్ని నింపిన...ఆ రోజుని...అసలు నేను ఎలా మర్చిపోగల్ను?

నేటికి తలపు మాత్రానికే నా కళ్ళముందు మెదుల్తుంది కదా?

* * *

అప్పుడు నా వయస్సు పంధొమ్మిది సంవత్సరాలు. విశాఖలో బిఎస్సీ ఆఖరి సంవత్సరం చదువుతున్నాను.

మా నాన్నగారి ఉద్యోగ రీత్యా ఏడాదికి ఒక ఊరు బదిలీ అవుతూ వుండేది.

అందుకని నన్ను విశాఖలో అత్తయ్య వాళ్ళింట్లో చదువుకి పెట్టారు నాన్న.

మా మావయ్య బిజినెస్ మాగ్నెట్. అత్తయ్య వాళ్ళది స్వంత ఇల్లు ద్వారకానగర్‌లో

అత్తయ్యకి ఆడపిల్లలు లేరు. నల్గురూ మగపిల్లలే.

నేను మా అత్తయ్యకి కాబోయే పెద్ద కోడల్ని. తన కోడలు ఉద్యోగాలు చేసి వూళ్ళేలక్కర్లేదు గాని గ్రాడ్యుయేట్ మాత్రం అయివుండాలని ఆవిడ కోరిక. అందాకనన్ను వాళ్ళింటో పెట్టుకుంది. నాకు చదువు చెప్పించడంతో పాటు పెళ్ళి కాకముందే ఒక విధంగా ఆదుపు చేసింది.

మోహన్ అత్తయ్య పెద్ద కొడుకు.

మెడిసన్ పూర్తి అయ్యింది.

హౌస్ సర్జన్‌లోకి వచ్చాడు

మోహన్ నా కాబోయే భర్తగా పెద్దలందరూ ఏనాడో నిర్ణయించారు.

అత్తయ్య ఆ అనురాగంతోనే నన్ను ఇంట్లో పెట్టుకుని చదివిస్తోంది కూడా. కేవలం పెద్దలు నిర్ణయించారనే కాదు నాకూ...ఎందుకో... మోహన్ అంటే ఇష్టం. చామన చాయలో ఎత్తుగా వుంటాడు. వుంగరాల జుత్తు గుండ్రటి మొఖం ఆకర్ణాంతం సోగలు దేరిన కళ్ళు. చిలిపినవ్వు చిందించే పెదవులు

ఇవీ మా మోహన్‌బావ ఎస్సెట్సు!

అందుకే నాకు మా మోహన్ నచ్చాడు.

అతనికి నేనంటే ఇష్టం అనటానికి ఎన్నో నిదర్శనాలు వున్నాయి...

అప్పుడప్పుడూ నా అందాన్ని ప్రశంసించేవాడు.

నేను డ్రెస్ కొనుక్కున్నప్పుడు అతను దగ్గరుండి సెలక్టు చేసేవాడు.

నా కోసం చిన్న చిన్న కానుకలు తెచ్చి ఇచ్చేవాడు.

తన స్కూటర్ మీద నన్ను తరచు కాలేజీ దగ్గర దింపేవాడు.

నా ఫ్రెండ్స్‌తో సినిమాకివెడితే రాత్రి చీకట్లో

వంటరిగా రాలేనని, తన చదువు డిస్టర్బ్ చేసుకుని హాలు దగ్గరికి వచ్చి నన్ను రిసీవ్ చేసుకునేవాడు "అంతేనా?"

అప్పుడప్పుడూ అత్తయ్య లేకుండా చూసి నా నొక్కుల గుంజి నా పెదాల మీద ఎంగిలి చేసేవాడు. ఒకోసారి గాట్లు పడేవి పళ్ళుగా రక్తం చిమ్మేది.

నేను "అవును"- "కాదు" అనే అవకాశం కూడా ఇచ్చేవాడుకాదు

అయినా అనుక్షణం అత్తయ్య మా యిద్దరి మధ్య కంచుగోడలా నిలిచి కనురెప్పలతోనే కాపు కాసేది ఏ వేళా 'నిఘా' వేసేది.

"చదువు ఇలా పూర్తికాగానే రెడీమేడ్ హజ్బెండ్‌లా అందమైన డాకరు బావ, అమ్మలా చూసుకునే అత్తయ్య మన రేఖ కేమే అదృష్టవంతురాలు. పెళ్ళిచూపుల అవమానాలు, వరకట్నాల వేధింపులు, అత్త ఆరళ్ళు మన రేఖకి లేవు' అనేవారు నా ఫ్రెండ్సు నన్ను పొగుడుతూ

నిజమే కదా?

అలాంటి క్షణాల్లో నా ఆనందం అంబరం అయ్యేది

* * *

కాలేజికి టరమ్ హాలిడేస్ ఇచ్చారు అమ్మా నాన్నల దగ్గర కాకినాడలో గడిపి దాదాపు ఇరవై రోజుల తరువాత తిరిగి విశాఖ వచ్చాను.

ప్రయాణం బడలికతో పగలంతా నిద్రపోయి సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో మంచం మీంచి లేదాను

చల్లటి నీళ్ళతో స్నానం చేసి, డ్రెస్ అయి అత్తయ్య పెట్టిన కాఫీ టిఫిన్ తిని ఫ్రెండ్ లక్ష్మి దగ్గరకి బయలుదేరాను

"రేఖా! పెంద్రాళే వచ్చెయ్యి. మరీ చీకటి పడితే మీ మామయ్య కోప్పడతారు" అంది అత్తయ్య జాజిపూల చెండు నాజడలో పెడుతూ.

"అత్తయ్యా! నేను ఇంకా చిన్నపిల్లని అనుకుంటున్నావా? డిగ్రీ పూర్తి చేస్తున్నానుకదా?" అన్నాను ఓణీ సరిచేసుకుంటూ.

అత్తయ్య కళ్ళుతిప్పి—

"ఎంత చదివినా ఆడపిల్లవే కదా" అంది సరసంగా నా బుగ్గ గిచ్చుతూ.

"థాంక్స్" అంటూ నవ్వి రోడ్డు మీదికి వచ్చాను

అయితే—నేను వెళ్ళేసరికి లక్ష్మి ఇంట్లోలేదు అంతా సినిమాకి వెళ్ళారుట.

ఇంటికి పెద్ద తాళం వేసివుంది.

"నా ప్రాణం వుసూరుమంది



"సరే! దగ్గరలో బీచ్ వుందికదా? కాస్సేపు కూర్చుని వెళదాం... కాస్త రిలీఫ్‌గా వుంటుంది" అని అటువైపు బయలుదేరాను

విశాఖపట్నం ఎంతో అందమైన ప్రదేశం ఆ అందానికి ముఖ్య కారణం ఈ నీలి రంగు సముద్రం.

భూమ్యాకాశాలని ఏకం చేస్తూ అనంతంగా పరుచుకున్న నీలిరంగు సముద్రం... అంతెత్తున లేచి విరిగిపడే అలలూ...

ఎవరికోసమో నిరీక్షించి,చెలివాలికట్టని ఒరుసుకుని, నిరాశతో వెనక్కి వెళ్ళే కెరటాలు...

అర్థంకాని మూగస్త్రీ వేదనలా "హోరున" సముద్రఘోష...జీవితమంతా నిద్రహారాలుమాని ఆ ఒడ్డున గడపవచ్చు. అంత సౌందర్యం... ఆహ్లాదం.

కవుల రసవత్తరమైన కావ్యాలు వ్రాయవచ్చు

గాయకులు గొంతెత్తి గానం చెయ్యవచ్చు.

చిత్రకారులు తమ కుంచెల్ని కదిలించవచ్చు.

ఇలా ఎందరికో ఈ నీలి సముద్రం అలరిస్తుంది.

ఆలోచిస్తూ సముద్రపు ఒడ్డుకి వచ్చాను.

నీరెండలు దిగిన సంధ్యలో బీచ్ అందంగా ఆహ్లాదంగా వుంది.

వేసవి కావటంతో జనంకూడా బాగానేవున్నారు.

ఇసుకలోనడుస్తూ తెలుసున్న వాళ్లు ఎవరైనా కనిపిస్తారేమోనని తలఎత్తిన నా చూపు ఒకేచోట సర్పదష్టలా అట్టే నిలిచిపోయింది.

ఒక్కక్షణం నా గుండె ఆగి రెట్టింపు వేగంతో కొట్టుకోసాగింది.

నా కళ్ళు మరింతగా విశాలంగా అయ్యాయి.

దూరంగా...

చెలియలి కట్టకి చేరువలో...

విరిగిపోయిన పాతబోటుకి ఆనుకుని స్టైయిలుగా కూర్చున్నాడు మోహన్

అలవాటుగా అతని పెదాలమధ్య సిగరెట్.

మా మోహన్‌కి ఎదురుగా కాస్త దగ్గరలో ఒక అమ్మాయి కూర్చునివుంది.

ఆకుపచ్చరంగు పట్టుపరికిణీ. లేతగులాబిరంగు ఓణీ. గులాబీరంగు జాకెట్టు

మానవకాంత రూపం ధరించిన రామచిలుకలా ఆమె మధ్య ఒదిగిన గులాబీ సుందరిలావుంది.

పొడవుగావున్న రెండుజడల్లో ఒకటి ముందుకి వేసుకుంది.

ఆ జడకొసల్ని మునివేళ్ళతో మెలిపెడుతూ తలదించుకుని కూర్చుంది.

ఆమె పెదాలు సన్నటి చిరునవ్వులో ఒంపు తిరిగాయి. విరగబూసిన జాజి తీగలమధ్య నుంచి జారిన...దశమి వెన్నెలాంటి పల్చని చిరుసిగ్గు ఆమె చెక్కిళ్ళలో దోగాడుతోంది.

ఆ అమ్మాయి ముఖంలోకి చూస్తూ మా మోహన్ ఏదో నవ్వుతూ చెపుతున్నాడు

ఆ అమ్మాయి నిశ్శబ్దంగా చిరునవ్వుతో వింటూంది

తెల్లగా...కాస్త...బొద్దుగా అందంగా... ముఖ్యంగా "నాకంటే" అందంగా వుంది.

అలాంటి అమ్మాయి సమక్షంలో... నా కాబోయే...భర్త మోహన్?

నా కళ్ళు నన్ను మోసం చెయ్యటం లేదుకదా! వాళ్ళని ఒకసారి నిశితంగా పరికించి చూశాను. సందేహం లేదు.

అతను బావే!

కాని ఆమె?

విషబాణం దెబ్బతిన్న పిట్టలా నా గుండె విలవిల్లాడింది.

నేను ఎంతగానో ప్రేమించి ఆరాధించే మొహన్...నేను కాక మరొక అమ్మాయితో ఏకాంతంలో...

అసలు ఆ అమ్మాయి ఎవరు? వాళ్ళిద్దరూ ఏం మాట్లాడుకొంటున్నారు? ఎన్నాళ్ళ పరిచయం?

ప్రేమా? లేక స్నేహమా?

నా కళ్ళల్లో జలపాతాలు దూకుతుంటే. మునిపంటితో పెదవి నొక్కి అతి నిగ్రహంతో ఆవేశాన్ని అణచుకున్నాను.

వాల్తు వీధులు నడిచి ఇంటికి ఎలా వచ్చానో నాకే తెలియదు

సంధ్యా దీపంతో గడపలోనే ఎదురొచ్చిన అత్తయ్య నన్ను చూసి ఏదో అంది.

కాని నాకు వినిపించ లేదు

సరాసరి వేగంగా నా గదిలోకి వచ్చి మంచంలో వాలిపోయ్యాను

చుక్కలు చుక్కలుగా జారిన కన్నీరు మరుక్షణం నా చెక్కిళ్ళపై కాల్వకట్టింది.

పదినిముషాలు...పావుగంట...

అవి నిశ్శబ్దంగా గడిచిపోయ్యాయి. ఆ తరువాత లేచి కన్నీరు తుడుచుకున్నాను



## బంగారం

"నేపట్టిందల్లా బంగారమవుతుందన్నారు నాకు సందేహంగా వుంది" అన్నాడు ఆనంద్ గోవింద్‌తో.

"ఓ పనిచెయ్. నీ తల పట్టుకుచూడు..." అన్నాడు గోవింద్.

-ఎస్. శారద (హైదరాబాద్

బాత్‌రూంలోకి వెళ్ళి ఫ్రెష్ అయ్యాను. ఆ రాత్రి తినటోతే రుచించలేదు పుస్తకం తెరిస్తే తలకి ఎక్కలేదు పడుకుంటే నిద్ర పట్టలేదు

కన్ను మూసినా తెరిచినా ఆ దృశ్యమే కళ్ళముందు కదులుతోంది

నాకంటే అందమైన అమ్మాయితో నాకాబోయే భర్త మోహన్!

నిద్ర ఎలా పడుతుంది?

కారంచిచ్చులా వేదన నన్ను దహించి వేస్తోంది.

ఎంత అశాంతి!

అసలు ఎందుకిలా జరిగింది.

చూసే మూడ్స్' లేకున్నా నా చెయ్యి పట్టుకుని బలవంతాన నన్ను సినిమాలకి లాక్కెళ్ళే మోహన్...

తరచూ తన స్కూటర్‌మీద నన్ను కాలేజి దగ్గర డ్రాప్ చేసే మోహన్...

"తప్పంటూ" నేను ఎంత దీనంగా వుండి ఎంత నిరసనగా విదుల్చుకొన్నా నన్ను మూర్ఖంగా చెయ్యిపట్టి గుంజి నా పెదాలు ఎంగిలి చేసిన మోహన్...

"నువ్వు నా మరదలువి. నీ మీద నాకు సర్వహక్కులూ వున్నాయ్" అంటూ నాపై అజమాయిషీ చెలాయించిన మోహన్...

ఎందుకు మోసం చేశాడు తనని?

నాలో ఎందుకు ఆశలు రేపాడు?

నాకంటే అందమైన అమ్మాయి కనిపించిందని మా అత్తయ్యని బంధాన్ని కాదనుకున్నాడు!


మోహన్ గురించి నేను ఎంత గొప్పగా ఊహించుకున్నాను?

కాని పువ్వుపువ్వున వాలే తుమ్మెదా మోహన్? ఇంత జరిగినా మోహన్‌పట్ల నా హృదయంలో ప్రేమ చెక్కు చెదరలేదు

అంతరాంతరాలలో ఏదో ఆశ!

వింత

-రామకృష్ణ





## తెలిక

"ఈమధ్య ఏదో ఇంటర్వ్యూ కెళ్ళావుకదా; ఏమైంది?" అడిగాడు చిదానందం సదానందాన్ని

"ఆఖీసరి పోస్టు కదాని కష్టమైన ప్రశ్నలన్నీ చదువుకెళితే, తేలికవన్నీ అడిగారు" వాపోయాడు సదానందం

శ్రీనాథ (శ్రీకాకుళం)

నిజంగా అతనికి తనపై మక్కువ లేకపోతే ఆ మాట ఈ పాటికి చెప్పేవాడే కదా

కాని చెప్పలేదు అంటే ?

తన పట్ల అనురాగం వున్నట్లే కదా !

వాళ్ళిద్దరూ శాస్త్ర పరిచయస్తులై ఏదో... కాకతాళీయంగా అలా కల్సుకుని వుండవచ్చు

కాని తను ఏదో పూహించుకుంటోంది

అంతా తన భ్రమ - మోహ ఆ అమ్మాయికీ అతనికి మధ్య కేవలం స్నేహం ఎందుకు కాకూడదు ?

మోహన్ డాక్టర్

ఆ వృత్తిలో ఉన్న వాళ్ళకి ఆడ-మగ పరిచయం అంత ఎగ్జట్టు కాదు. అతి సామాన్యం ఇదీ అంతే అయి వుంటుంది. తను అనవసరంగా గోరంతలు కొండంతలు చేసి బాధ పడుతోంది

అవును

"అంతే" తాత్కాలికంగా మనసుని ప్రార్థించుకున్నాను. కాని మనసులో ముల్లు కదులుతోంది. గుండె లోతుల్లో ఎక్కడో మానని గాయం అయ్యింది.

ఆ గాయం నుంచి రక్తం బొట్లు బొట్లుగా రాలుతోంది

నా కళ్ళు నన్ను మోసం చేస్తాయా ?

నా మనసు నాకు అబద్ధం చెప్తోందా ?

ఆ మర్నాడు నాకు కాలేజి లేదు.

మోహన్ హాస్పిటల్ కి వెళ్ళగా చూసి అతని గదిలో ప్రవేశించాను

అతని పుస్తకాల డ్రాయరు, బట్టల బీరువా ప్రక్క అన్ని వెతికాను.

నా అనుమానం "నిజం" అయ్యింది

రెండు జడలు పువ్వుల ఓణీ, నల్ల జాకెట్టు మెడలో గొలుసు, సన్నటి చిరునవ్వుతో అందమైన ఆ అమ్మాయి ఫొటో మోహన్‌బావ డైరిలో భద్రంగా

'డైరీ అంటే హృదయానికి ప్రతిబింబంకదా!

అంటే మా మోహన్ హృదయంలో...

ఆ క్షణం...నా గుండె ఆగిపోలేదు.

ఎందుకో ?

* *

ఆ తరువాత అంతా నేను అనుకున్నట్లే జరిగింది.

అత్తయ్యని, మామయ్యని ఎదిరించి మోహన్ ఆ అమ్మాయినే పెళ్ళి చేసుకున్నాడు

ఇప్పుడు విశాఖలో స్వంతంగా ప్రాక్టీసుచేస్తూ ఆ అమ్మాయితో, ఇద్దరు రత్నాల్లాంటి పిల్లలతో స్వార్జితంతో కట్టుకున్న ఇంట్లో ఆనందంగా జీవితం సాగిస్తున్నాడు.

అదృష్టం కల్సివచ్చి అనతికాలంలోనే మంచి డాక్టర్‌గా పేరు ప్రఖ్యాతులు అపారమైన డబ్బు సంపాదించుకున్నాడు

పదిహేను సంవత్సరాలు కాలగర్భంలో కల్సిపోయ్యాయి.

మా జీవితాల్లోనూ కుటుంబాల్లోనూ చాలా మార్పులు వచ్చాయి.

నేను పి.జి. చేసి ట్రయినింగ్ అయి లెక్చరర్‌గా ఉద్యోగం సంపాదించుకున్నాను

కాని నా జీవితంలో పూడ్చలేని అగాధం 'వర్తి' అలాగే మిగిలిపోయింది

మా నాన్న చనిపోయ్యారు. అమ్మ అన్నయ్యల దగ్గిరే వుంటుంది.

వండుకునే ఓపిక లేక నేను హాస్టల్‌లో ఉంటున్నాను

అమ్మని నా దగ్గిరికి వచ్చి వుండమంటే ఉండటంలేదు.

అసలు నన్ను పట్టించుకోవటం మానివేసింది. నేను పెళ్ళి చేసుకోలేదని ఆవిడకి కోపం ?

కాని నేను ఏం చెయ్యను ?

ముప్పై సంవత్సరాలు నిండినా నా మనసు పెళ్ళిమీదకి పోవటంలేదు.

నేను అతన్ని మరిచిపోలేననిగాని, మా ప్రేమ పవిత్రమైంది అనిగాని, నాకు మోహన్‌కి మధ్య వున్న బంధం విడిరానిదనిగాని నేను చెప్పను.

కాని

ఎందుకో ... మోహన్ చేసిన వంచన నా గుండెని వ్రయ్యలు చేసింది

జీవితంపట్ల, ప్రేమపట్ల, మగవాడిపట్ల ఒక విధమైన విరక్తిభావం ఏర్పరిచింది. వైరాగ్యాన్ని కలిగించింది. ఆ రోజుల...ఏమీ తెలియని ఆ లేతవయసు మోహన్ నన్ను కాదన్నాడన్న భావన నా అహాన్ని దెబ్బతీశాయి. సున్నితమైన మనసుకి తగలకూడని చోట దెబ్బ తగిలింది


ఆ గాయం ఇప్పటికి పచ్చిపుండులా అలానే వుంది

అలాగని ' మోహన్ లేకుండా బ్రతకలేనని గాని. అతనితోడిదే నా జీవితం అనిగాని. విరహంతో నా మనసు కాలుతోంది' అని కూడా నేను చెప్పను

నిజానికి నాకు ఎప్పుడోగాని మోహన్ బావ జ్ఞాపకం రాదు.

కాలేజీ లెక్చరర్‌గా ఒక విధమైన రొటీన్ జీవితానికి అలవాటుపడ్డాను. పదిహేనువందలదాకా జీతం వస్తుంది. ఉన్నంతలో హాయిగా ఆనందంగానే గడిచిపోతోంది

తెల్చుకోని —ఎమ్.బి. కిషన్



కాని—

ఎందుకో...ప్రేమ, పెళ్ళి గురించి ఆలోచిస్తే మనసు-దెబ్బతిన్న పావురంలా మూల్గుతుంది.

ఒకవిధమైన విరక్తిలాంటి భావం, చిత్రమయిన ఫీజిడిటీ. వైరాగ్యం నన్ను ఆవహిస్తాయి.

ఏ మగవాడి మొహం చూసినా అతనిలో నాకు మోహన్ కనిపిస్తాడు.

"లవ్ ఈజ్ టూ హార్ట్స్ మ్యూజిక్ ఇన్ వన్ సాంగ్!"

కాని నా ప్రేమగీతాన్ని నేను ఒక్కర్తినీ పాడుకున్నాను అందుకే దెబ్బతిన్నాను

ఆ రోజు-కుండబద్దలు కొట్టినట్లు—మోహన్ నన్ను పెళ్ళి చేసుకోనని, ఆ రాధికనే పెళ్ళి చేసుకుతీరతానని చెప్పిన ఆ రోజు ఇంట్లో పెద్ద గొడవ అయ్యింది.

అత్తయ్య తల బాదుకుంది. మామయ్య ఆస్థిలో చిల్లిగవ్వ వాటా కూడా ఇవ్వనని బెదిరించాడు.

అప్పుడు బావ నా దగ్గరికి వచ్చి "రేఖా, నువ్వయినా నన్ను అర్థం చేసుకో! మేనరికాలు మంచివి కావు అదీగాక చిన్నప్పట్నుంచి నిన్ను చూస్తున్నాను మా యింట్లో మామధ్య వుంటూ చదువుకున్నావ్ నా కంటికి ఎప్పుడూ సోదరిలాగే కనిపించావ్. ఫ్రెండులాగ అనిపించావ్‌తప్ప, భార్యగా అనిపించలేదు. పెద్దవాళ్ళది బాధ సహజం కాని నువ్వయినా దయచేసి నన్ను అర్థం చేసుకో! నావైపునుంచి కొంచెం ఆలోచించు ప్లీజ్..."

దీనంగా నా చేతులు పట్టుకుని బ్రతిమలాడాడు మోహన్.

ఆ క్షణంలో నాకు నవ్వు వచ్చింది, ఏడుపూ వచ్చింది.

ఎన్నోసార్లు నా అందాన్ని మెచ్చుకున్నాడు నా అలంకరణని, స్మార్ట్‌నెస్‌ని పొగిడాడు. ఎవరూ లేని అదను చూసి గభాల్న నన్ను రెండు చేతుల మధ్య బంధించి...ఎంగిలి చేశాడు.

ఇదంతా సోదరభావంతోనే చేశాడు

'ఛీ! ఏం మగవాళ్ళు?' అందుకే చెప్పాను



## తోలు

"మీ స్నేహితుడేమిటండీ; మాటకిముందు తోలు వలుస్తా అంటాడు?" అడిగింది పంకజం పద్మనాభాన్ని.

"వాడు మాంసం వ్యాపారం చేస్తాడులే!" చెప్పాడు పద్మనాభం.

-ముద్దంశ్రీ (శ్రీశైలం ప్రాజెక్టు)

"బావా! అంతా నీ యిష్టప్రకారమే జరుగుతుంది. నిజానికి నాకు మేనరికం ఇష్టంలేదు" అన్నాను. అంతే!

"ఓసి పాపిష్టిదానా?" అంటూ అరిచింది అత్తయ్య.


# రు. 40000 విలువచేసే బహుమతులు గెలవండి

## ఏవన్ మిక్సర్-గ్రైండర్ క్విజ్ పోటీ

1వ బహుమతి టి.వి. లేదా రూ 2,500/- నగదు.

2వ బహుమతి టేప్ రికార్డర్ లేదా రూ. 1000/- నగదు.

3వ బహుమతి 100 ఏవన్ బహు ఉపయోగకారి కిచెన్ మెషీన్ రు 280/- తగ్గింపు రేటుపైన లేదా 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ రు 180/-

ఇది అమ్మకాల ప్రోత్సాహక పథకం. భారత దేశమంతటా మా ఏవన్ మిక్సర్ని ప్రచారము పొందేట్టు చేయడమే దీని ధ్యేయం.

ఈ క్రింది మూడు లైనులలో మేము పదకొండునుంచి 19 వరకు అంకెలను ఎటునుంచి కూడినా మొత్తం నలభైఅయిదు వచ్చే విధంగా ఉపయోగించాము.

పన్నెండు పదిహేడు పదహారు
పంథొమ్మిది పదిహేను పదకొండు
పద్నాలుగు పదమూడు పద్దెనిమిది

మీరు చేయవలసినది :-

అదే విధంగా మీరు పన్నెండు నుంచి ఇరవై వరకు అంకెలను మూడు లైనులలో ఎటు వైపు నుంచి కూడినా నలభై ఎనిమిది వచ్చే విధంగా ఉపయోగించవచ్చును. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి




నిబంధనలు, షరతులు : ఒక కుటుంబం నుంచి కేవలం ఒక ఎంట్రీ మాత్రమే ఆమోదిస్తారు తెల్ల కాగితం మీద లేదా పోస్ట్ కార్డు మీద కూడా వ్రాసి ఎంట్రీ పంపించవచ్చును సరియైన పరిష్కారాలకు బహుమతి ఇస్తారు ఫలితాలు నిర్ణయమైన వెంటనే విజేతలకు తెలియజేస్తారు యాజమాన్యం వారి నిర్ణయం తుది నిర్ణయం మీ ఎంట్రీని 15 రోజుల్లోగా పంపించండి మీ చిరునామా ఇంగ్లీషులో లేదా హిందీలో మాత్రమే వ్రాయండి




NATIONAL TRADING CO.
8996, Shidipura Karol Bagh New Delhi - 5.



## ఆగుతుంది

"హనుమాన్లుగారూ! పదోనెంబరు బస్సు ఏటిగట్టునే ఆగుతుందన్నారు నిజమేనా?" అడిగాడు వాలి.

"దచ్చినట్టాగుతుంది లేకపోతే ఏట్లో పడిపోదూ!" అన్నాడు హనుమాన్లు

-ఎన్. శారద (హైదరాబాద్)

---

అయినా నేను తల దించుకున్నాను అంతే! మా దారులు వేరయ్యాయి. అయితే నా మనసు వేరుకాలేదు దాన్ని నేను మార్చలేకపోయాను

కాని—

ఎందుకో... ప్రేమ, పెళ్ళి అన్న పదాలపట్ల ఒక విధమైన నిరసన నాలో ఏర్పడిపోయింది.

ఏ మగవాడి ముఖంలోకి చూసినా నాకు మా మోహనే కనిపిస్తాడు.

మోహన్ స్పర్శతో, ఆలింగనతో, ప్రేమతో నా లేతవయసు నా స్వచ్ఛమైన మనసు మలినం అయ్యాయి

ఈ పరిస్థితిలో ఈ అమలిన దేహన్ని వేరొకరికి ఎలా అర్పించను? అన్నింటిని మించి నేను మోహన్ని ఎంతగానో ప్రేమించానుకదా? ఈ మాటంటే నా మనసు ఒప్పుకోదు 'అహం' అడ్డు వస్తుంది. కాని నా అంతరాత్మ అబద్ధం చెప్పదు కదా? దానికి నిజం తెల్సు

మోహన్ నా మనసు...నా ప్రాణమేకాదు నా శరీరం అణువణువునా నా దేహం మొత్తం అతనే నిండిపోయాడు

అందుకే అమ్మ ఏడ్చి మొత్తుకున్నా వినకుండా ట్రైనింగ్ అయి, ఉద్యోగం పేరుతో అయిన వాళ్ళందరికి దూరంగా వచ్చేశాను. లెక్చరర్‌గా స్థిరపడ్డాను. ఇప్పుడు నా వయసు ముప్పై దాటింది.

"రేఖా! పప్పన్నం ఎప్పుడు పెడతావ్?"

"అమ్మాయ్! నీ పెళ్ళెప్పుడు?

"మేడమ్! మీరెందుకు పెళ్ళి చేసుకోలేదు?'

ఇలాగే...ఎన్నో ప్రశ్నలు, ఎన్నో రకాలుగా నన్ను ఎందరో అడుగుతూ వుంటారు

నా గురించి నా వెనకాల ఎన్నో రకాలుగా చెప్పుకుంటారు

కాని వాళ్ళందరికి 'ఇదంతా' ఎలా చెప్పను? ఏమని చెప్పను? అందుకే నిశ్శబ్దంగా వుండిపోతాను వాళ్ళంతా నన్ను పతిత అనుకోని, "పరాజిత' అనుకోని నా గురించి రూమర్సు, గాసిప్స్, స్కాండల్స్ ప్రచారం కానీ... ఆ విషయాల గురించి నేను మరీ ఎక్కువగా ఆలోచించి మనసు పాడు చేసుకోను.

పాస్ట్ ఈజ్ పాస్ట్

కాని...

నా పెళ్ళిగురించి ఎవరైనా ప్రశ్నించినపుడు "నవ్వి" వూరుకుంటాను.

నేను ఎప్పుడూ నవ్వుతానని, నాకు దిగులు లేదని, చాలా జాలీగా వుంటానని, నా కొలీగ్సు నా హాస్టల్ ఫ్రెండ్సు నాగురించి కాస్త వ్యంగ్యంగా అప్పుడప్పుడూ కామెంట్సు చేస్తూ వుంటారు. తమాషా ఏమిటంటే— అప్పుడు కూడా నేను నవ్వుతాను.

కాని—

ఆ నవ్వు వెనక దాగిన నా కన్నీటి కథ ఎవరికి తెల్సు?

అసలు ఎందుకు తెలియాలి? ✱

---


సుఖ దాంపత్య జీవితమునకు పెండ్లిముందు తర్వాత కలుగు నరముల బలహీనత గుప్తరోగములకు సుఖ దీర్ఘ చర్మ వ్యాధులకు, సంతానములేని సోదరీమణుల సంతానముకొరకు ఉత్తమ ఆయుర్వేద చికిత్సకై సంప్రదించండి



FOUNDER

ప్రసిద్ధిచెందిన సెక్స్ వైద్యులు:

Dr. BH. M V. S. RAO
(Govt. Regd.)

ప్రతి నెల ఈ క్రింద తేదీలలో క్యాంప్ కలదు

3. 4 తేదీలు తిరుపతి హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్‌వద్ద
5. 6 తేదీలు నెల్లూరు హోటల్ అజంతా, ట్రంక్ రోడ్
7 తేదీ ఒంగోలు హోటల్ అభిలాష్, జి టి రోడ్
8, 9 తేదీలు కాకినాడ ద్వారకా లంచ్‌హోమ్, మెయిన్‌రోడ్
10. 11 తేదీలు వైజాగ్ హోటల్ ఊటీ, డాబా గార్డెన్స్

ఆశా క్లినిక్ (మేడపైన)

విజయా టాకీస్ వద్ద విజయవాడ-2

FOUNDER; LATE DR. BH.HANUMANTHA RAO

❊ నూతన యవ్వనం పొందండి ❊



జీవితములో పోగొట్టుకున్న యవ్వనము నరముల బలహీనతలను తిరిగి పొందుటకు ఇతర చికిత్సల వలన ప్రయోజనము పొందక విసుగుచెందినవారు సంపూర్ణ సుఖము పొందుచున్నారు

భారత్ ఆయుర్వేద వైద్యములో నిపుణత పొందిన

కవిరాజ్. డా॥ డి. హనుమంతరావు (L.I.M.S)

మహంకాళి వీధి. సికింద్రాబాదు

సలహాఫీజు 10 రూ॥లు, మందుల చార్జీలు ప్రత్యేకం.

సంప్రదించు వేళలు:

ఉదయం 8 నుండి 12 వరకు. పగలు 3 నుండి 7 వరకు.

ఆదివారం: ఉదయం 8 నుండి 12 వరకు.

ప్రతి నెల 4, 5 తేదీల్లో విశాఖపట్టణం. హోటల్ ఊటీ, డాబాగార్డెన్స్‌లో క్యాంపు కలదు